




# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శుక్రవారం 9 మే 2025 పేజీలు 8




# ఎమ్మెల్యే జగన్‌కి ఎంపీ చిన్ని సవాల్

- జగన్ ప్రభుత్వంలోనే జరిగిన భారీ లిక్కర్ స్కామ్
- గత ఆరేళ్లుగా విజయవాడ ఎంపీగా చేసిన వ్యక్తి జగన్ దగ్గర పాలేరుగా చేరాడు
- జగన్ ఆలోచనలను అమలు చేస్తున్న పాలేరు
- రూ.3,600 కోట్ల లిక్కర్ స్కామ్‌పై 24 గంటల్లో జగన్ సిబిఐ ఎంక్వైయిరీ కోరాలని డిమాండ్
- లిక్కర్ స్కామ్‌ని డైవర్ట్ చేయటానికి జగన్ అండ్ బ్యాచ్ హైదరాబాద్ లో ప్రణాళికలు
- దుబాయ్, అమెరికాలో రెండు కంపెనీల ద్వారా డబ్బు తరలించినట్లువచ్చిన వార్తల్ని నిగ్గు తేల్చాలి

వివరాలు 2లో

నిగనిగలాడే మామిడిని చూసి...

## మోసపోవద్దు





కాల్షియం కార్బైడ్‌తో మగ్గబెట్టిన మామిడి పండ్లు



సహజ పద్ధతిలో మగ్గబెట్టిన మామిడి పండ్లు

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 08, మేజర్ న్యూస్ :** మంచి రంగుతో నిగనిగలాడే మామిడిని చూసి మోసపోవద్దని.. కాల్షియం కార్బైడ్, హానికారక, నిషేధిత రసాయనాలతో మగ్గబెట్టిన పండ్లతో ప్రజారోగ్యానికి పెనుముప్పు ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మామిడి, అరటి, బొప్పాయి వంటి తొందరగా పాడయ్యేందుకు అవకాశమున్న పండ్లను మగ్గబెట్టడానికి నిషేధిత రసాయనాలు వాడకుండా తీసుకుంటున్న చర్యలపై సమీక్షించేందుకు గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. వరిగడ్డి వంటి వాటిలో మగ్గబెట్టిన పండ్లతో ఆరోగ్యానికి ఎలాంటి హానీ జరగదని.. అలా కాకుండా హానికారక రసాయనాలు వాడితే ఆర్సినిక్, ఫాస్ఫరస్ అవశేషాలతో చర్మ రోగాలు,

2

మసులా బీచ్ ఫెస్టివల్‌కు

## పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా ఖ్యాతిని మరింత ఇనుమడింప చేసేలా నిర్వహణ
- ఉత్సవాలకు లక్షలాది మంది ప్రజలు తరలి వచ్చే అవకాశం
- అసౌకర్యాలు, అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా చర్యలు
- కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : త్వరలో జరగబోయే మసులా బీచ్ ఫెస్టివల్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావుతో కలిసి బీచ్ ఫెస్టివల్ కు చేయవలసిన ఏర్పాట్లు, బందోబస్తు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. రేఖా చిత్రపటాన్ని పరిశీలించి ప్రదర్శనశాలలు, ఫుడ్ కోర్టులు, పార్కింగ్, బీచ్ కబాడీ, పడవ పందాలు వంటి క్రీడల నిర్వహణ, పారిశుద్ధ్యం, జనసమూహ నిర్వహణ, తాగునీటి ఏర్పాట్లు, వైద్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఖ్యాతిని మరింత ఇనుమడింప చేసేవిధంగా మసుల బీచ్ ఫెస్టివల్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ ఉత్సవాలకు లక్షలాది మంది ప్రజలు తరలి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యాలు, మిగతా 2లో...

ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు

## కట్టుదిట్టంగా ఏర్పాట్లు

- వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- వేసవి నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 8, మేజర్ న్యూస్ :** ఈ ఏడాది ఇప్పటికే వివిధ పరీక్షలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని.. ఇదే విధంగా ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.

2లో

(మొదటిపేజీ తరువాయి)

## మసులా బీచ్ ఫెస్టివల్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎల్ ప్రధానంగా కార్యక్రమాలన్నీ సాయంత్రం నుంచే మొదలయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో కార్యక్రమం జరిగే ప్రాంతం తో పాటు రహదారుల వెంబడి విద్యుత్ దీపాలు ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు, పోలీస్ అవుట్ పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. సముద్ర తీరం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, సముద్రంలో నిర్దేశిత దూరం వరకు రక్షణ వలయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవాలను తిలకించడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమృద్ధిగా తాగునీటిని ఏర్పాటు చేయడంతో పాటు, పెద్ద మొత్తంలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు పారిశుధ్యం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మసుల బీచ్ ఉత్సవాలలో పాల్గొనేందుకు వచ్చే క్రీడాకారులు, ఇతర ప్రముఖులకు కావలసిన వసతి సదుపాయాలు, అతిథి గృహాల ఏర్పాట్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సహాయ కలెక్టర్ ఫరీన్ జైద్, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, బందరు డిఎస్పి చప్పిడి రాజా, బందరు ఆర్డిఓ కే స్వాతి, మెప్మా పీడీ సాయిబాబు, తహసిల్దార్ హరినాథ్, ఈవెంట్ ఆర్గనైజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## నిగనిగలాడే మామిడిని చూసి మోసపోవద్దు



గొంతు సమస్యలు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. నిషేధిత రసాయనాలు వాడకుండా రైతులు, వ్యాపారులకు అవగాహన కల్పించాలని.. కృత్రిమంగా మగ్గబెట్టేందుకు అనుమతి ఉన్న ఈథెఫోన్ ఫౌడర్‌ను ఉపయోగించే విధానంతో పాటు ఇథిలీన్ ఛాంబర్లపైనా అవగాహన కల్పించాలన్నారు. 100 పీపీఎం వరకు మాత్రమే ఇథిలీన్ ట్రీట్‌మెంట్‌కు అనుమతి ఉందని, అయితే ఈ ఫౌడర్ ప్యాకెట్లను ఎట్టిపరిస్థితుల్లోనూ పండ్లకు నేరుగా తాకకుండా చూడాల్సిన అవసరముందన్నారు. మామిడి పండ్ల కొనుగోలు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సహజ పద్ధతులతో మగ్గిన పండ్లు, హానికారక రసాయనాలతో మగ్గిన పండ్ల మధ్య తేడాను గుర్తించడంపైనా అవగాహన కల్పించాలని, కార్బైడ్ ఉపయోగించి మగ్గబెట్టిన పండ్లపై నల్లని మచ్చలుంటాయని వివరించారు. బాగా కడిగి పండ్లు తినేలా అవగాహన కల్పించాలన్నారు.

**ఉమ్మడి తనిఖీలను ముమ్మరం చేయండి**

పట్టణ ప్రాంతాలతో పాటు నున్న, కేదారేశ్వరపేట వంటి మార్కెట్లలో ఆహార భద్రత, మునిసిపల్, ఉద్యాన, మార్కెటింగ్ శాఖల అధికారుల బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలని, శాంపిళ్లను సేకరించి పరీక్షలకు పంపాలన్నారు. నిషేధిత రసాయనాలు వాడినట్లు తేలితే ఆహార భద్రత, ప్రమాణాల చట్టం మేరకు క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా కార్బైడ్, నిషేధిత రసాయనాలు ఉపయోస్తే ఆ విషయాన్ని జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నంబరు 94403 79755కు ఫోన్‌చేసి తెలియజేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఆహార భద్రత అధికారి, కమిటీ సభ్య కన్వీనర్ ఎన్.పూర్ణచంద్రరావు, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీకుమార్, జిల్లా అగ్రీ ట్రేడ్ మార్కెటింగ్ అధికారి కె.మంగమ్మ, గజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రమేష్‌బాబు, ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జగన్‌కి ఎంపీ చిన్ని సవాల్

**విజయవాడ మేజర్ న్యూస్ :** జగన్ పాలనలో జరిగిన రూ.3,600 కోట్ల లిక్కర్ స్కామ్ నుంచి దృష్టి మరల్చేందుకు జగన్ తో పాటు అక్కడ చేరిన విజయవాడ పాలేరు కలిసి అసత్య ఆరోపణలు చేస్తున్నారు. అంతే కాదు పది రోజుల క్రితం హైదరాబాద్ లో జగన్ పాలేరు తో పాటు మరో నలుగురు కలిసి డైవర్షన్ పాలిటిక్స్ చేసేందుకు, తనపై బురద చల్లేందుకు వ్యూహారచన చేశారు. జగన్ రెడ్డి సాక్షి పేపర్ లో కేశినేని ఇంటర్నేషనల్ లిమిటెడ్ (అమెరికా), కేశినేని గ్లోబల్ ఎంటర్ ప్రైజస్ (దుబాయ్) ఈ రెండు కంపెనీలు ద్వారా డబ్బులు తరలించినట్లు జగన్ తోపాటు ఆయన పాలేరు ఆరోపించారు. అందుకే ఈ రెండు కంపెనీలు ఎవరి పేరు మీద వున్నాయో...ఎక్కడ వున్నాయో తెల్చటంతో పాటు లిక్కర్ స్కామ్ సూత్ర దారులెవ్వరో కనిపెట్టేందుకు సిబిఐ విచారణ కోరుతూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ సిబిఐ లేఖ రాశారు. అంతే కాదు ఎమ్మెల్యే జగన్ రెడ్డి దమ్ము, దైర్యం వుంటే 24 గంటల్లో సిబిఐ విచారణ కోరుతూ లేఖ రాయాలని సవాల్ విసిరారు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా తనకి లిక్కర్ స్కామ్ కి సంబంధం వుందని వచ్చిన ఆరోపణలు ఖండిస్తూ ఎంపీ కేశినేని శివనాథ్ గురువారం తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.తన పై వచ్చిన ఆరోపణలు చేసిన మాజీ ఎంపీ కేశినేని ఎంపీ నాని ని జగన్ పాలేరు గా అభివర్ణించారు. అంతే కాదు జగన్ తోపాటు కేశినేని నాని పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మీడియా సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి ఎమ్మెల్యే జగన్ దగ్గర విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని పాలేరుగా పని చేస్తున్నాడు. ఆ పాలేరు చేసే పనులు ఏంటంటే జగన్ ఆలోచనలను అమలు చేయటమన్నారు. అందులో భాగంగానే తన పై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. హైదరాబాద్ లో తన స్థలం, రాజ్ కసిరెడ్డి స్థలం పక్క పక్కనే వుండేవని, తనకి స్థలంలోకి రాకపోకలు సాగించాలంటే తన స్థలం నుంచే రావాల్సి వుండటంతో ఇద్దరం కలిసి డెవలప్ చేయటానికి ఒక కంపెనీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2020-21 లో నాలుగైదు సార్లు రాజ్ కసిరెడ్డి కలిశాను.. రాజ్ కసిరెడ్డి జగన్ తో సత్ససంబంధాలు కలిగి వుండటంతో కంపెనీ ప్రారంభించిన ఆరునెలల్లో తనకి కోట్ల రూపాయలు నష్టం కలుగుతున్నా తృణప్రాయం వదిలేసి వచ్చినట్లు తెలిపారు. ఆ రోజు నుంచి ఈ నాటి వరకు రాజ్ కసి రెడ్డి తో తనకి ఎలాంటి సంబంధాలు లేవని స్పష్టం చేశారు. ఇలాంటి ఆరోపణలు చేయటానికి ప్రధాన కారణం...లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మర్చలటానికి జగన్ అండ్ బ్యాచ్ చేస్తున్న కుట్రగా తెల్చి చెప్పారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయంలో జరిగిన రూ.3,600 కోట్ల లిక్కర్ స్కామ్ లో భాగస్వామ్యులు ఎవరనేది అందరికీ అర్ధమవుతున్నపరిస్థితి వుందన్నారు. రిటైర్ట్ ఐ.ఎ.ఎస్ అధికారి సుప్రీం కోర్ట్ లో బెయిల్ నిరాకరణకు గురైన ఆ అధికారి ఆధ్వర్యంలో ఈ లిక్కర్ స్కామ్ జరిగిందనేది వాస్తవమన్నారు. అన్ని దారులు కూడా తాడేపల్లి ప్యాలెస్ లోని నాలుగవ నెంబర్ గది వైపుకే చూపిస్తున్నాయన్నారు. ఈ నాలుగవ నెంబర్ గదిలోకి నలుగురికే అనుమతి వుందన్నారు, ఈ లిక్కర్ స్కామ్ లో వున్నజగన్ దంపతులు ఇద్దరు. సుప్రీం కోర్ట్ లో బెయిల్ రిజెక్ట్ మాజీ అధికారి, లిక్కర్ స్కామ్ నిందితుడు పోలీస్ కస్టడీలో వున్న రాజ్ కసి రెడ్డికే ఎంట్రీ వుందన్నారు. ఈ లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మార్చేందుకు పదిరోజుల క్రితం హైదరాబాద్ లో ఐదుగురుతో ఒక సమావేశం జరిగిందని, అందులో ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, గోవిందప్పతో సహా విజయవాడ పాలేరు కూడా ఉన్నట్టు చెప్పారు. అలాగే విజయవాడ ప్రాంతానికే చెందిన మరో వ్యక్తి కూడా వున్నాడని వివరాలు తెలియాల్సివుందన్నారు. వీరంతా కలిసి పబ్లిక్ డొమైన్ లో వున్న నా వివరాలు సేకరించి అసత్య ఆరోపణలు చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలెరు ఎన్నికల ముందే ఈ వివరాలు మీడియా కి చెప్పటం జరిగిందన్నారు. రాజ్ కసిరెడ్డి తో వున్న ఆ లింక్ ను పట్టుకుని కట్టు కథలు అల్లుతున్నారన్నారు. మాజీ ఎంపీ కేశినేని నాని జగన్ కి ఐదారు సంవత్సరాల క్రితమే అమ్ముడుపోయి పాలేరుగా మారడన్నారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో కూడా ప్రతి నిత్యం జగన్ రెడ్డి మేసేజ్ లు పంపించి కోవర్ట్ గా పని చేశాడన్నారు. జగన్ హయంలోనే లిక్కర్ స్కామ్, శాండ్ స్కామ్ జరిగిందని, టిడిపి ఎంపీ గా వున్న ఈజగన్ పాలేరు అప్పుడు ఎందుకు జగన్ ను నిలదీయ లేదంటూ నిగ్గదీశారు. ఆ రోజు లిక్కర్ స్కామ్ లో డబ్బులు, ఇసుక లో డబ్బులు తీసుకున్నాడు అందుకే జగన్ అన్యాయాలను



నిలదీయలేదన్నారు. జగన్ రెడ్డి సాక్షి పేపర్ లో కేశినేని ఇంటర్నేషనల్ లిమిటెడ్ (అమెరికా), కేశినేని గ్లోబల్ ఎంటర్ ప్రైజస్ (దుబాయ్) రెండు కంపెనీలు ద్వారా తను డబ్బులు తరలించినట్లు జగన్ తో పాటు ఆయన పాలేరు ఆరోపించారు. ఈ రెండు కంపెనీలు ఎవరి పేరు మీద వున్నాయి...ఎక్కడ వున్నాయో తేల్చాలి..అందుకే తన సిబిఐ ఎంక్వైయిరీ కోరుతూ సిబిఐ కి లేఖ రాసినట్లు తెలిపారు. ఈ రెండు కంపెనీలు పాలేరు కంపెనీలా? జగన్ రెడ్డి కంపెనీలా నిగ్గు తేల్చాలన్నారు. జగన్ రెడ్డి లా సూట్ కేసు కంపెనీలు పెట్టే అలవాటు లేదన్నారు.. కష్టర్జితంతో పైకి ఎదిగానని తన కుటుంబానికి ఐదారు కంపెనీలు వున్నాయన్నారు.అవన్నీ పబ్లిక్ డోమైన్ లో ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యే జగన్ రెడ్డి లిక్కర్ స్కామ్ కి, రూ.3,600 కోట్లకి సంబంధం లేదనుకుంటే 24 గంటల్లోపు సిఈ సిబిఐ ఎంక్వైయిరీ కోరాలని సవాల్ విసిరారు. ఈ లిక్కర్ స్కామ్ సొమ్ము జగన్ రెడ్డి దగ్గరికి వెళ్లిందనే అందరికీ తెలిసిన విషయమే. దర్యాప్తు ముమ్మరం చేయటంతో నువ్వు నీ అనుచరులతో కలిసి ఆడే డ్రామాలు కట్టిపెట్టాలన్నారు. నీ అనుచరులు పాలేర్లు ఎంత అరిచి గోల చేసిన లాభం లేదని, తాడేపల్లి ప్యాలెస్ లో నాలుగవ నెంబర్ గదికి డబ్బులు వెళ్లాయన్నారు. తన నిజాయితీ నిరూపించుకునేందుకు సిబిఐ ఎంక్వైయిరీ కోరినట్లు తెలపగ్గా జగన్ రెడ్డి కి దమ్ము దైర్యం వుంటే నా సవాల్ స్వీకరించాలన్నారు. జగన్ పాలేరు చిరంజీవి పార్టీ పెడితే ఆ పార్టీలోకి వెళ్లాడు. పాలేరు వెధవ వేషాలు చూసి పార్టీ నుంచి తప్పించారు.ఈ పాలేరు చిరంజీవి, పవన్ కళ్యాణ్ డబ్బులు తీసుకన్నారని ఆరోపించాడు. ఆ తర్వాత 2019 నుంచి జగన్ రెడ్డి కి అమ్ముడై పోయాడన్నారు. జగన్ పాలేరు కి లిక్కర్ స్కామ్ గురించి ముందే తెలుసు అన్నారు. తాను కరుడుగట్టిన తెలుగుదేశం పార్టీ అభిమానినని చెప్పటంతో పాటు, నేను పార్టీలు మారలేదు..మారేది లేదు... నా జీవింతాం తెలుగుదేశంలోనే ఉంటా... తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, విజయవాడ పార్లమెంట్ ప్రజల కోసం కష్టపడతా...అభివృద్ధి కోసం, పరిశ్రమల కోసం, ఉద్యోగాల కోసం, యువకుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు, పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా, కృషి చేస్తానన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం కాదు...ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. తాను దాక్కునే రకంగా కాదన్నారు.


**శృత దేశం గర్వం అణిచిన ఇండియన్ ఆర్మీ**

పహల్గాంలో ఉగ్రవాది దాడికి పాల్పడిన ఉగ్రవాద శిబిరాలను దేశ ప్రజలు గర్వపడేలా భారత సైన్యం నేల మట్టం చేసిందని ఎంపీ కేశినేని శివనాథ్ ఇండియన్ ఆర్మీకి ప్రజలందరి తరుఫున ధన్యవాదాలు తెలిపారు. పహల్గాం లో టూరిస్టులను అతి దారుణంగా కాల్చి చంపిన ఉగ్రవాదులను వాటి సంస్థ శిబిరాలను నిర్మూలించే విధంగా పాకిస్తాన్ సరిహద్దులోని 9 ఉగ్రవాద శిబిరాలపై చేసిన దాడి దేశ ప్రజలందరూ స్వాగతిస్తున్నారని తెలిపారు.దేశాన్ని ముక్కలు చేయాలనుకున్న శత్రు దేశం గర్వం దేశ సైనికులు అణిచి చూపించారన్నారు. ఉగ్రవాద శిబిరాల పై దాడి వాటి నాశనం పహల్గాం ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఉపశమనం గా వుందన్నారు. కులమతాలకు అతీతంగా దేశ ప్రజలందరి ఆకాంక్ష మేరకు ఈ దాడులు జరిగియన్నారు.. దేశానికి ఇలాంటి గొప్ప విజయానికి అందించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు..ఇలాంటి సైనిక వీరుల వల్లే దేశం సురక్షితంగా వుందన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

జి.లక్ష్మీశ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన ఇంటర్మీడియెట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సమన్వయ శాఖల అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఇంటర్ మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయన్నారు. మొదటి సంవత్సరానికి సంబంధించి బెటర్‌మెంట్ రాసే విద్యార్థులతో కలుపుకొని మొత్తం 28,909 మంది విద్యార్థులకు 73 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 5,565 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 23 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, నాలుగు సిటింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరుగుతోందన్నారు. పరీక్ష పత్రాలను స్టోరేజ్ పాయింట్ల నుంచి పరీక్షా కేంద్రాలకు తరలింపు మొదలు ప్రతిదశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశం



చారు. బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిఘా విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద తప్పనిసరిగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రాథమిక చికిత్స కిట్లను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలను నో సెల్ ఫోన్ జోన్లుగా ప్రకటించినందున, అందుకు తగ్గట్లు భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి (డీఐఈవో) బి.ప్రభాకరరావు, డీఈవో యూవీ సుబ్బారావు, డీఈసీ సభ్యులు జి.ఝాన్సీ, ఎన్.వెంకట్‌రావు, టి.ఆర్యపతి, విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ డి.చంద్రశేఖర్, డీపీవో పి.లావణ్య కుమారితో పాటు విద్యుత్, వైద్య ఆరోగ్యం, పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా ఉన్న తమ స్టోర్లలో ప్రత్యేకమైన పరిమళ (పెర్ఫ్యూమ్) తయారీ అనుభవంతో..

# మాతృదినోత్సవం జరుపుకుంటోన్న టైటాన్ వరల్డ్






విజయవాడ, మే 8, మేజర్ న్యూస్: జ్ఞాపకాలను రేకెత్తించే శక్తివంతమైన మార్గాన్ని సెంట్ (సువాసన ) కలిగి ఉంది . చాలా మందికి, తల్లి నుంచి వచ్చే సువాసన అత్యంత ఓదార్పునిచ్చే, శాశ్వతమైన బంధంగా నిలిచిపోతుంది. ఈ మాతృదినోత్సవ సందర్భంగా, టైటాన్ వరల్డ్ ఆ ప్రియమైన బంధాన్ని ఆమె ఎల్లప్పుడూ గుర్తుంచుకునే బహుమతితో, ఆమె ప్రేమ వలె కలకాలం ఉండే పరిమళంతో గౌరవించమని మిమ్మల్ని ఆహ్వానిస్తుంది. ఆ శాశ్వత బంధాన్ని ఆలోచనాత్మకంగా తీర్చిదిద్దిన స్టోర్ లోపలి అనుభవం ద్వారా వేడుక జరుపుకోండి. మే 10, 11 తేదీలలో, భారతదేశ వ్యాప్తంగా 163 కి పైగా టైటాన్ వరల్డ్ స్టోర్లు ప్రత్యేకమైన పరిమళం తయారీ కార్యకలాపాలను నిర్వహించనున్నాయి, ఇది కస్టమర్లు తమ జీవితాల్లో అత్యంత ప్రియమైన మహిళ– తమ తల్లితో చిరస్మరణీయమైన క్షణాలను సృష్టించడంలో సహాయపడటానికి రూపొందించబడింది. ఈ కార్యకలాపం అతిథులను సువాసన మిశ్రమం యొక్క కళలో పాల్గొనమని ఆహ్వానిస్తుంది, ప్రత్యేకంగా ఎంపిక చేసిన ముఖ్యమైన నూనెలను ఉపయోగించి వ్యక్తిగతీకరించిన 50మిల్లీ లీటర్ల పరిమళం ను రూపొందించడానికి వీలు కల్పిస్తుంది. తల్లి, బిడ్డల మధ్య సహకార ప్రయత్నం అయినా లేదా ఆమె కోసం ప్రేమగా సృష్టించబడిన ఆశ్చర్యకరమైన బహుమతి అయినా, ఈ ఆచరణాత్మక అనుభవం ఆనందం, జ్ఞాపకాలు, లోతైన అనుబంధాన్ని రేకెత్తించడానికి ఉద్దేశించబడింది, ఇవన్నీ అనుకూలీకరించిన సువాసనలో బాటిల్ చేయబడ్డాయి. ఈ స్టోర్ లోపలి కార్యక్రమం సాంప్రదాయ షాపింగ్‌కు మించి ఆకర్షణీయమైన, అనుభవపూర్వక రిటైల్ క్షణాలను సృష్టించడానికి టైటాన్ యొక్క నిరంతర నిబద్ధతతో సమలేఖనం చేయబడింది. భాగస్వామ్య అనుభవాలను సృష్టించడానికి వారి కస్టమర్ల పట్ల బ్రాండ్ యొక్క అభివృద్ధి చెందుతున్న విధానాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమం గురించి టైటాన్ కంపెనీ లిమిటెడ్, వాచెస్ అండ్ వేరబుల్స్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ రాహుల్ శుక్లా మాట్లాడుతూ, "టైటాన్ వద్ద , మేము ఎల్లప్పుడూ అత్యంత ముఖ్యమైన సంబంధాలను వేడుక జరుపుకోవడంను నమ్ముతాము. ఈ ప్రత్యేకమైన పరిమళ తయారీ అనుభవంతో, మేము నిజంగా వ్యక్తిగతమైన , హృదయపూర్వకమైనదాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము, మా కస్టమర్లు బహుమతిని మాత్రమే కాకుండా, వారి తల్లులతో శాశ్వత జ్ఞాపకాన్ని సృష్టించుకునే అవకాశం అందిస్తున్నాము. ఈ కార్యక్రమం, అర్థవంతమైన క్షణాలు, శాశ్వత బంధాలను అందంగా ఒడిసిపట్టే టైటాన్ స్ఫూర్తిని అందంగా ఒడిసి పడుతుంది "అని అన్నారు.

టైటాన్ వరల్డ్ స్టోర్లలో ప్రత్యేక జోన్లు ఉంటాయి, ఇక్కడ నిపుణులైన ఫెసిలిటేటర్లు, సువాసన ప్రొఫైల్‌లను అర్థం చేసుకోవడం నుండి వారి స్వంత ప్రత్యేకమైన కలయికలను మిళితం చేయటం వరకు పరిమళపు సృష్టి ప్రక్రియ ద్వారా కస్టమర్లకు మార్గనిర్దేశం చేస్తారు. వినియోగదారులు ప్రీమియం బాటిల్‌లో కస్టమైజ్డ్ పెర్ఫ్యూమ్‌ను తీసుకువెళ్లవచ్చు , ఇది ఈ సందర్భానికి సరైన జ్ఞాపకంగా నిలవనుంది. ఎంజి రోడ్ స్టోర్‌లో ప్రత్యేకంగా స్టోర్ల లోపలి వేడుకల ఆనందాన్ని ఆస్వాదించండి.

# విజన్ ఏఐని ఆవిష్కరించిన సామ్‌సంగ్

విజయవాడ మేజర్ న్యూస్ : భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ అల్ట్రా ప్రీమియం 2025 మోడళ్ల నియో క్యూఎల్ఈడీ 8కె, నియో క్యూఎల్ఈడీ 4కె, ఓఎల్ఈడీ, క్యూఎల్ఈడీ టీవీలు, ది ఫ్రేమ్ లైనప్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇది విప్లవాత్మకమైన సామ్‌సంగ్ విజన్ ఏఐ టెక్నాలజీని భారతీయ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువస్తుంది. ఈ ఆవిష్కరణలో ప్రధాన ఆకర్షణగా కొత్త సామ్‌సంగ్ విజన్ ఏఐ నిలుస్తుంది. ఇది తదుపరి తరం ఏఐ సామర్థ్యాలతో అసమానమైన గృహ వినోద అనుభవాన్ని అందిస్తుంది. సామ్‌సంగ్ విజన్ ఏఐ అత్యాధునిక సాంకేతిక కార్యాచరణను వ్యక్తిగతీకరించిన అనుభవంతో గరిష్ట పనితీరు కోసం ఏఐ మెరుగైన చిత్రం, ధ్వనిని జత చేస్తుంది.




## దేవిడ్ వార్నర్ నటించిన రాబిన్హుడ్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్,

# సరికొత్త ధారావాహిక ఘరానా మొగుడు ప్రారంభం!







సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటలకు, మీ జీ తెలుగులో!

నితిన్, దేవదత్త నాగే, శ్రీలీల, వెంకీ కుడుముల దర్శకత్వంలో,నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మించిన ఈసినిమాలో నితిన్, శ్రీలీల, దేవదత్త నాగే,సిజ్లు, డేవిడ్ వార్నర్ ముఖ్య పాత్రలు పోషించారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించినఈ యాక్షన్ ఎంటర్టైనర్ని మీరూ తప్పకుండా చూసేయండి.

అమరావతి, మే 8, మేజర్ న్యూస్: తెలుగు ప్రేక్షకులకు ఇరవై నాలుగు గంటలు నాన్‌స్టాప్ వినోదంఅందించే జీ తెలుగు ఈ వారం మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలతో అలరించేందుకు సిద్ధమైంది.థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకున్న సూపర్ హిట్ సినిమా 'రాబిన్హుడ్'ను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది. చిన్నపిల్లల్లోని నటనా ప్రతిభనువెలికితీస్తూ అశేష ప్రేక్షకాదరణతో కొనసాగుతున్న డ్రామా జూనియర్స్ 8 ఈ వారంమాతృదినోత్సవం ప్రత్యేక ఎపిసోడ్తో అలరించేందుకు సిద్ధమైంది. ప్రారంభం నుంచీ జీతెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న జీ తెలుగు సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ ఈవారం ఫినాలేకి చేరుకుంది. అంతేకాదు కుటుంబ కథతో పవన్ సాయి, అక్షిత, భావన ప్రధానపాత్రల్లో తెరకెక్కుతున్నసరికొత్త సీరియల్ ఘరానా మొగుడు ప్రారంభంకానుంది. యాక్షన్ఎంటర్టైనర్ రాబిన్హుడ్ ఈ శనివారం సాయంత్రం 6 గంటలకు, డ్రామా జూనియర్స్ 8 మాతృదినోత్సవ ప్రత్యేక ఎపిసోడ్ రాత్రి 9 గంటలకు,సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ గ్రాండ్ ఫినాలే ఆదివారం రాత్రి 9గంటలకు, సరికొత్త ధారావాహిక ఘరానా మొగుడు మే 12న ప్రారంభం,

వారం వారం వినోదభరితమైన స్కిట్లో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న డ్రామా జూనియర్స్ 8 ఈ వారం మరో ప్రత్యేక ఎపిసోడ్తో వచ్చేస్తుంది. మాతృదినోత్సవం సందర్భంగా అనిల్ రావిపూడి తల్లి ఈ షోలో పాల్గొనన్నారు. మరి మీరూఈ ఎపిసోడ్ని మిస్ కాకుండా చూడండి. ఇక, ప్రతి శనివారం ఆటపాటలతో ప్రేక్షకులకు వినోదం పంచుతున్న జీతెలుగు సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ గ్రాండ్ ఫినాలేకు చేరుకుంది. ఇక ఈఎపిసోడ్లో రోజా, మంచు లక్ష్మి పాల్గొని మరింత వినోదం పంచారు. అంతేకాదు! జీ తెలుగు మే 12న మరో కొత్త ధారావాహిక ఘరానామొగుడు ప్రారంభిస్తోంది. ఈ సీరియల్ కుటుంబం, ప్రేమ ముఖ్యానేపథ్యాలుగా తెరకెక్కుతోంది. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటలకు జీతెలుగులో ప్రసారమయ్యే ఘరానా మొగుడు సీరియల్ మిస్కాకుండా చూడండి!, ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథతో ఘరానా మొగుడు సీరియల్ జీ తెలుగువీక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. పవన్ సాయి, అక్షిత ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, భావన, తేజల్, శరత్ చంద్ర, సుచిత్ర కీలకపాత్రల్లో కనిపించనున్నారు.

## దేవాలయాలకు కమిటీ సభ్యుల నియామకానికి ఉత్వరులు జారీ

నందిగామ, మే 8, మేజర్ న్యూస్ : మండలంలోని పలు దేవాలయాల కు కమిటీ సభ్యుల నియామకానికి దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు గ్రూపు దేవాలయాల ఈఓ నారాయణ నరసింహామూర్తి గురువారంఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మాగల్లు మదన గోపాల స్వామి దేవాలయం, లింగాలపాడు లక్ష్మీ పేరంటాల అమ్మవారు దేవాలయం, దామలూరు కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయం, నందిగామ పట్నం సీతారామాంజనేయ స్వామి దేవాలయాలకు పాలకవర్గ సభ్యుల ఎన్నికకు దరఖాస్తు చేసుకొని ఆయా దేవాలయాల కార్యాలయాల్లో అందజేయాలని గ్రూపు దేవాలయాల నరసింహామూర్తి తెలిపారు.

## కేసరపల్లిలో అనుమోలు హోమ్ ఫుడ్స్ ప్రారంభం



గన్నవరం, మే 8, మేజర్ న్యూస్ : గన్నవరం మండలం కేసరపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన అనుమోలు హోమ్ ఫుడ్స్ ని మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పొట్లూరి బసవరావు, కేసరపల్లి సర్పంచ్ చేబ్రోలు లక్ష్మిమౌనిక, ఉప సర్పంచ్ జాస్తి శ్రీధర్ బాబులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇంటి తరహాలో తయారు చేసిన ఆహార పదార్థాలు అనుమోలు హోమ్ ఫుడ్ ద్వారా అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇళ్ళలో తయారు చేసుకోలేనివారు అనుమోలు హోమ్ ఫుడ్స్ లో మంచి రుచికరమైన ఆహార పదార్థాలు దొరుకుతున్నాయన్నారు. నూతనంగా ప్రారంభించిన హోమ్ ఫుడ్స్ మంచి అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. అనంతరం పొట్లూరి బసవరావు, సర్పంచ్ లక్ష్మిమౌనిక స్వీట్స్ తీసుకొని మొదటి కొనుగోలు ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఫుడ్స్ చైర్మన్ దంపతులు అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గన్నవరం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, మాజీ ఎఎంసీ చైర్మన్ కోటగిరి వరప్రసాదరావు, ఎంపీటీసీ శౌంరి కిషోర్, పొట్లూరి ధాబా ప్రొప్రయటర్ కెల్లా రాంప్రసాద్, ఎస్.యల్.వి విల్లాస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అడుసుమిల్లి రాధాకృష్ణ, సెక్రెటరీ ఎం.బి.ఆర్.ప్రసాద్ పాల్గొన్నారు.

## మంచిని కాపాడటానికి శ్రీకృష్ణ పరమాత్ముడు అవతరించారు

ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



చందర్లపాడు, మే 8, మేజర్ న్యూస్: మండలం లోని పాత బెల్లంకొండ వారి పాలెం గ్రామంలో గురువారం శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమినేతలతో కలిసి పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ. దైవమై రక్షిస్తూ, గురువులా నేర్పిస్తూ, స్నేహితుడై వెన్నంటి నిలుస్తున్న నందగోపాలుని ఆశీస్సులతో ప్రజలంతా ఆనందమయ జీవితం గడపాలని ఆ శ్రీకృష్ణ భగవానుడు మీ కుటుంబాన్ని ఆనందంతో, ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలి. గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీకృష్ణ పరమాత్ముడిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తుచేసుకుని ముందుకు సాగడమే. ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీ కృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చు.కృపా, కటాక్షం రాష్ట్రంపై సదా ఉండాలని వేడుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అమ్మినేని జ్వాలా ప్రసాద్, గుత్తికొండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





## నరసింహస్వామి సంబరాల్లో ఎమ్మెల్యే రాజా



పెదపారుపూడి మే 8 మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంట్రప్రగడ గ్రామంలో గురువారం జరిగిన నర సింహస్వామి సంబరాలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చిగురు పూజల అనంతరం కుమార్ రాజాను ఆశీర్వదించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులను ఎమ్మెల్యే కుమార్ రాజా ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, పార్టీ నాయకులు చిలక ఆంజనేయులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ పై సమీక్షా సమావేశం



జగ్గయ్యపేట, మే 8,మేజర్ న్యూస్ : జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయములో స్వర్ణ ఆంధ్ర విజన్ డాక్యుమెంట్ @ 2047కు సంభందించి నియోజకవర్గ ఆచరణ ప్రణాళికలు తయారు చేయు నిమిత్తం శుక్రవారం జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రత్యేకాధికారి జి.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యములో సమీక్షా సమావేశము జరుగును. ఈ కార్యక్రమంనకు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ జగ్గయ్యపేట శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ వారు, నందిగామ రెవిన్యూ డివిజినల్ అధికారి, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట, వత్సవాయి, నందిగామ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహశీల్దార్లు, మండలస్థాయి అధికారులు పాల్గొనెదరు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుమార్ రాజా, మంద కృష్ణ మాదిగ, ఉండవల్లి శ్రీదేవి



తోట్లవల్లూరు మే 8 మేజర్ న్యూస్ : తోట్లవల్లూరు మండలం గరికపర్రు గ్రామంలో గురువారం జరిగిన జుజ్జువరపు శ్రీనివాసరావు కుమారుని వివాహ వేడుకలలో పాల్గొన్న పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి లతో వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాంప్రసాద్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధ్వానంగా గండేపల్లి - కీసర రోడ్డు



కంచికచర్ల మే 8 మేజర్ న్యూస్ : గండేపల్లి నుంచి కీసర వెళ్లే రహదారి మధ్యలో భారీ గుంత ఏర్పడి అధ్వానంగా తయారైంది. ఈ మధ్యకాలంలో కురిసిన స్వల్ప వర్షానికి గుంతలోకి వర్షపు నీరు చేరి పాదచారుల, వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తుంది. దీంతో ఈ మార్గం గుండా వెళ్లే వాహనదారులు, పాదాచారులు,గర్భిణీ స్త్రీలను తీసుకెళ్లి ఆటోలు బాగా ఇబ్బందుల కు గురవుతున్నారు.సంబంధిత అధికారులు గాని,పంచాయతీ వారు గానీ స్పందించి కనీసం గుంతలకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరారు.

# ఆక్వా డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభించిన వాటర్ బేస్





విజయవాడ మేజర్ న్యూస్ : శాస్త్రీయ ఆధారిత సాంకేతిక పరిష్కారాలను రైతుల అందుబాటులోకి తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో తామరకొల్లు గ్రామంలోని నవ్యశ్రీ ఆక్వా ట్రేడర్స్ వద్ద నూతనంగా వాటర్‌బేస్ ఆక్వా డయాగ్నోస్టిక్ సెంటర్ (ఏడీసీ అక్వా ల్యాబ్)ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్ ను ది వాటర్‌బేస్ లిమిటెడ్ సంస్థ యొక్కచీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అల్లూరి చోల వర్మ, జనరల్ మేనేజర్ ఎమ్ శక్తి గురువారం అధికారికంగా ప్రారంభించి రైతులకు అందుబాటులో తీసుకొచ్చారు. అనంతరం మాట్లాడుతూ నీటి & సీడ్ నాణ్యత పరిశీలన, రొయ్య రోగ నిర్ధారణ, నిపుణుల సలహాలు అనేవి వాటర్ బేస్ ఏ డి సి అందించే ప్రధాన సేవలుగా చెప్పారు. ఇప్పటికే నెల్లూరు, భీమవరం గణపవరం ప్రాంతాల్లో విజయవంతంగా సేవలందిస్తున్న వాటర్‌బేస్ ఆక్వా డయాగ్నోస్టిక్ సెంటర్ (ఏ డి సి అక్వా ల్యాబ్) లతో పాటు ఇది కూడా ఆక్వా రైతులకు సమయోచిత సాంకేతిక సలహాలను అందించేందుకు తోడ్పడుతుందన్నారు. రొయ్యల సాగు చేసే రైతులకు త్వరగా, ఖచ్చితమైన సీడ్ , నీటి నాణ్యత విశ్లేషణ, రోగ నిర్ధారణ, ఉత్తమ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తుందని రైతులకుశాస్త్రీయ పరిష్కారాలను అందించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.

# అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన వీఎంసీ ఫైర్ ఆఫీసర్స్





విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి బుధవారం ఉదయం గాయత్రి నగర్ లో ఉన్న వాన్ హ్యూసెన్ షో రూమ్, అల్లె న్సోల్లీ షోరూమ్, శుభమస్తు షాపింగ్ మాల్, యం.జి.రోడ్, జోసలూకాస్ బిల్లింగ్, యం.జి. రోడ్‌లను వి యం సి సిబ్బంది ఆకస్మిక తనిఖీ చేసారు.

ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేం దుకు తీసు కోవల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయో గించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండే పార్టీ తెలుగుదేశం



పమిడిముక్కల మే 8 మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పార్టీ అధినాయకత్వం అన్నివేళల అండగా ఉంటుందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పమిడిముక్కల మండల పరిధిలోని తాడంకి గ్రామంలో ఇటీవల మరణించిన పార్టీ కార్యకర్త అనుపోజు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కుమార్ రాజా గురువారం 5,00,000/- లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. వెంకటేశ్వరరావు భార్య పార్వతికి ఎమ్మెల్యే ఈ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నారా లోకేష్ ప్రత్యేక కృషితో కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి దాని ద్వారా కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. లోకేష్ ముందు చూపుతో పార్టీ సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్తకు భీమా సౌకర్యం కల్పించి ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, మైనేని ఇందిర తదితరులు పాల్గొన్నారు.



పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కుమార్ రాజా

పమిడిముక్కల మండలం తాడంకి గ్రామంలో పార్టీ కార్యకర్తల కుటుంబాలను శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా గురువారం పరామర్శించారు. గ్రామంలోని కాగిత వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందగా గురువారం జరిగిన ఆయన పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియపరిచారు. గ్రామానికి చెందిన ఆరేపు అర్జునరావు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా భరోసాను ఇచ్చారు. అలాగే వీరంకి కోటేశ్వరరావు సతీమణి ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు. గ్రామానికి చెందిన సాదరబోయిన వినోద్ తండ్రి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన సానుభూతిని తెలియపరిచారు. అలాగే పార్టీ సీనియర్ నాయకులు యలమంచిలి పిచ్చేశ్వరరావు ను మర్యాద పూర్వకంగా కలిసి కొద్దిసేపు చర్చించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






# నెలలో రెండురోజులు సమాజసేవ...





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రతి నెలలో విద్యార్ధులు, అధ్యాపకులు రెండు రోజుల పూర్తిగా సమాజసేవ కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.రాంజీ ప్రకటించారు.జాతీయ మారిటైమ్ దినోత్సవం సందర్భంగా మన సముద్రం, మన అవకాశాలు,మన హక్కులు అనే అంశం పై ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్, బోర్డు ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రూ ఎడ్యుకేషన్ అనే సంస్థలతో కలిసి కృష్ణా విశ్వవిద్యాలయం నిర్వహించిన గూగుల్ మీట్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. నావెల్ అకాడమీ తో కృష్ణా విశ్వవిద్యాలయం చేసుకున్న ఒప్పందంలో భాగంగా వచ్చే విద్యా సంవత్సరం నుండి రెండు నూతన కోర్సు లను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. బాధ్యత గల పౌరులుగా జీవించాలి అంటే సమాజసేవ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఐఈఐ ఏపిఎస్సి చైర్మన్ ఆచార్య ఎంఎల్ఎస్ దేవకుమార్ మాట్లాడుతూ



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సుదీర్ఘ తీర ప్రాంతం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రణాళికలను రూపొంచడం శుభపరిణామం అన్నారు.విద్యార్ధులు ఆయా రంగాల్లో శిక్షణ పొందితే ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉంటాయని చెప్పారు. మజ్జిగాన్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ కంపెనీ ఇండిపెండెంట్ డైరెక్టర్ చందు సాంబశివరావు ముఖ్యోపన్యాసం చేస్తూ యువత సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడం చాలా అవసరమన్నారు.ఆ దిశగా విద్యాసంస్థలు కార్యక్రమాలు రూపొందించాలన్నారు. ఐఈఐ ఏపిఎస్సి గౌ. కార్యదర్శి ఆచార్య నరేష్ బాబు సమన్వయకర్తగా వ్యవహరించిన గూగుల్ మీట్ లో ఇండియన్ నేవీ కమాండర్ ఆదేశీ పాల్ సింగ్, డా ఉజ్వల్ లు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కెయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, సహాయ ఆచార్యులు,విద్యార్ధులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలో వేగంగా జల్ జీవన్ మిషన్ పనులు



### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 08, మేజర్ న్యూస్ :** జిల్లాలో జలజీవన్ మిషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కేంద్ర అధికారులకు వివరించారు. జలజీవన్ మిషన్ పథకం అమలు ప్రక్రియ, పథకం అమల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై గురువారం న్యూఢిల్లీ నుండి ప్రాజెక్టు అమలు జరుగుతున్న రాష్ట్రాలలోని జిల్లాల కలెక్టర్లతో కేంద్ర జల జీవన్ మిషన్ ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు నగరంలోని కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతీ ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించే జల జీవన్ మిషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రూ. 6,100 కోట్ల నిధులతో ఎన్‌టీఆర్ జిల్లాలోని 16 మండలాలు, కృష్ణాజిల్లాలోని 24 మండలాలు, ఏలూరు జిల్లాలోని పది మండలాలు మొత్తం 50 మండలాలను కలిపి వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి తాగునీరు అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలో రెండు వేల కోట్ల రూపాయల నిధులతో 337 పనులు జరుగుతున్నాయని, ఇవి వచ్చే ఆగస్టు నాటికి పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పులిచింతల నుండి నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని గ్రామాలకు, ఇబ్రహీంపట్నం వద్ద వీటీపీఎస్ కూలింగ్ కెనాల్ నుండి మైలవరం, జి.కొండూరు, తిరువూరు, ఎ.కొండూరు మండలాలలోని వివిధ గ్రామాలతో పాటు గొల్లపూడి వద్ద నుండి ఏలూరు జిల్లాలోని 10 మండలాలు, కృష్ణాజిల్లాలోని 24 మండలాలు, ఎన్టీఆర్ జిల్లాలోని తిరువూరు, విస్సన్నపేట, జి.కొండూరు మండలాల్లోని వివిధ గ్రామాలకు జలజీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందించే కార్యక్రమానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎస్.విద్యాసాగర్ పాల్గొన్నారు.

# దేవుని కృప, కరుణతోనే ఆనందదాయక జీవితం

**పమిడిముక్కల మే 8 మేజర్ న్యూస్ :** దేవుని కృప, కరుణ ఉంటే ప్రతి ఒక్కరూ ఆనందదాయక జీవితాన్ని గడపగలుగుతారని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పమిడిముక్కల మండలం గోపువానిపాలెం గ్రామంలో క్రీస్తు సువార్త సభలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలలుగా తాను కుటుంబ పరంగా ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఆ దేవుని కృప కారణంగా ప్రశాంతంగా ఉండగలుగుతున్నానన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించిన ఆ ప్రభువు తన యందు కొంతమేరకు విశ్వాసాన్ని ఉంచడం వల్లే తాను ప్రజాసమస్యలను తీర్చగలుగుతున్నానని పేర్కొన్నారు. దైవ సేవకులు పాస్టర్ ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సువార్త సభలలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు, మహిళలు పాల్గొన్నారు.



# రహదారుల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు

### ఎమ్మెల్యే కుమార్ రాజా





**పెదపారుపూడి మే 8 మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను మంజూరు చేస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వింజరంపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు గ్రామాల అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలను అందిస్తూ తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తమ ప్రభుత్వం అండగా ఉంటూ వారి కనీస అవసరాలు తీర్చేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, గ్రామ సర్పంచ్ కొమ్మా కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కూచిపూడి సుబ్బయ్య, గొరిపర్తి రవికుమార్, పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, ఎంపీడీవో సయ్యద్ సాధిక్, ఇఓఆర్ డి వంగ శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన హోంగార్డ్‌కి చెక్కు అందజేత




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా హోంగార్డ్స్ విభాగంలో సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వర్తిస్తూ గురువారం పదవి విరమణ పొందిన హోంగార్డ్ యం ఇ. వెంకటేశ్వరరావుకి రూ.3,86,240లు హోం గార్డ్స్ వన్డే కాంట్రిబ్యూషన్ చెక్కును జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు జిల్లా పోలీసు కార్యాలయంలో అందించి, అభినందించారు. ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ భవిష్యత్తులో మీకు ఎలాంటి సమస్య వచ్చినా,ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా తమకు తెలుపుకోవచ్చని, పదవీ విరమణ పొందినప్పటికీ మీరు పోలీస్ కుటుంబ సభ్యులేనని, పోలీస్ శాఖ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు, ఆర్ ఐలు రవికుమార్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వరికి డాక్టరేట్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్ విభాగంలో కాంట్రాక్ట్ సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న పెడసనగంటి జ్ఞానేశ్వరి ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ డిగ్రీ పొందారు.గృహ ఆర్థిక, పెట్టుబడి నిర్ణయాలు కృష్ణాజిల్లాలోని నమూనా కుటుంబాలలో ఆర్థిక, పెట్టుబడి నమూనాలలో వైవిధ్యాన్ని కొలిచే అధ్యయనం పై సమర్పించిన పరిశోధనకు గాను డాక్టరేట్ పొందారు. ఆంధ్రా విశ్వవిద్యాలయం ఆచార్యులు ఎస్ రజనీ పర్యవేక్షణలో పి జ్ఞానేశ్వరి పరిశోధనా గ్రంథాన్ని సమర్పించడం జరిగింది. డాక్టరేట్ సాధించిన జ్ఞానేశ్వరిని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ,మేనేజ్మెంట్ విభాగం విభాగ అధిపతి డా. ఎం శ్రావణి పలువురు ఆచార్యులు అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల మే 8 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల పరిధిలోని గోపువానిపాలెం కళ్యాణ మండపంలో జరిగిన తెలుగుదేశం పార్టీ నాయకుడు తాడేపల్లి వెంకటస్వామి కుమారుని వివాహవేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు తెలుగు మహిళ జిల్లా అధికార ప్రతినిధి మైనేని ఇందిర, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థినికి మేమున్నాం ఆర్థిక సాయం

**పెడన, మేజర్ న్యూస్:** స్థానిక 17 వ వార్డు మస్జిద్ దగ్గరలో నివాసం ఉంటున్న చేనేత కార్మికురాలు వుమ్మిటి లక్ష్మి (ఒంటరి మహిళ )ఆమె కుమార్తె వుమ్మిటి హారిక విద్యాభ్యాసం కొరకు కాలేజీ ఫీజు కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్నందున మేమున్నాం సేవా సంస్థ ద్వారా35000 వేల రూపాయల నగదు తో పాటు కొంత నిత్యవసర సరుకులు కూడా బందర్ రెవెన్యూ డివిజనల్ అధికారి చేతుల మీదగా అందించడం జరిగిందని ఆ సేవా సంస్థ చైర్మన్ వీణం శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆమె నివాసానికి వెళ్లి మచిలీపట్నం ఆర్డిఓ చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఒక ప్రకటనలో ఆ విద్యార్థి ఉన్నత విద్యని అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె తల్లి ఎంతో ప్రయత్నం చేయగా రెక్కాడితే గాని డొక్కాడని ఆ చేనేత కార్మికురాలు ఎంతో కష్టపడి చదివించిందని, కానీ విద్యాభ్యాసం రెండవ సం..ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడం వలన కాలేజి నిర్వాహకుల ఒత్తిడి మేరకు తమ సేవా సంస్థని ఆశ్రయించడంతో, కొలుకుల జె ఎస్ ,బళ్ల ప్రసాద్ ,సింగరాజు ప్రకాశరావు , ప్రసాద్ ,చందన నారాయణ రావు,మాచర్ల దుర్గాప్రసాద్, దాతల సహకారంతో ఆర్థిక సహాయం అందించటం జరిగిందని పేర్కొన్నారు. దీంతో ఆ ఫౌండేషన్ సభ్యులకు దాతలకు పట్టణ ప్రజలు, కొంతమంది ప్రముఖులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ కే అనీల్ కుమార్ ,కమిషనర్ మన్నెం గోపాలరావు , టీ పి ఓ.బళ్ల సుజనా , కొసనం కరుణ కుమారి ,నల్ల సాయి బాబు, పిచ్చుక విజయ్,మేడక కిషోర్,పట్టిసపు పవన్ కళ్యాణ్ ,పెడసనగంటి సాయికుమార్, రియాజ్ , కొండా వెంకటేశ్వర రావు, తదితరులు ఉన్నారు.

## సువార్త సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా





**పామర్రు మే 8 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని అడ్డాడ గ్రామంలో జరిగిన క్రీస్తు సువార్త సభలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దైవ సేవకులు, సువార్తికులు, క్రైస్తవ భక్తులకు ఆయన పలు సూచనలను అందించారు. ప్రభువును నమ్మిన వారికి ఎల్లప్పుడూ ఆయన అండదండలు, ఆశీస్సులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సువార్త సభల నిర్వాహకులు ఎమ్మెల్యే కుమార్ రాజాను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన విప్ సౌమ్య



**నందిగామ మేజర్ న్యూస్ :** నందిగామ పట్టణం శ్రీకరం కళ్యాణ మండపంలో గురువారం మందడపు నరసింహారావు కుమారుడి వివాహ వేడుకకు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమినేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మొక్కజొన్న రైతులు కుదేలు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** హఠాత్తుగా మబ్బులు ఒక్కసారిగా చీకట్లు కమ్మటంతో మండలంలో మొక్కజొన్న రైతుల గుండె గుబేలు మంటూ మొక్కజొన్న ఒకచోట పోగేసి పరదాలు కప్పుకోవడంలో గురువారం నిమగ్నమయ్యారు. పలువురు రైతులు మాట్లాడుతూ ఒకేలా వర్షం పడి మొక్కజొన్న తడిసినప్పటికీ ప్రభుత్వం కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించి మమ్మల్ని ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# నందిగామలో జర్నలిస్టులు నిరసన



**నందిగామ, మే 8, మేజర్ న్యూస్:** జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, అక్రమ కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ నందిగామ ఆర్ డి ఓ కార్యాలయం వద్ద జర్నలిస్టులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. జర్నలిస్టు లపై దాడులు ఖండిస్తూ నందిగామ ఆర్ డి ఓ బాలకృష్ణ కు జర్నలిస్టు నాయకులు వినతిపత్రం అందజేశారు. సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనంజయ రెడ్డి పై పోలీసుల చర్య అమానుషమని మీడియా పాత్రికేయ ప్రతినిధులు పేర్కొన్నారు. పోలీసుల చర్యను నిరసిస్తూ పాత్రికేయ సంఘాల ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి ఆర్డీవో బాలకృష్ణకు వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు, ఆకుల వెంకట నారాయణ, మీరా హుస్సేన్ పలువురు మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో పలువురు విలేకరులపై అక్రమ కేసులు బనాయించారని, తక్షణమే అక్రమ కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. వీరులపాడు ప్రజాశక్తి విలేఖరి లాల్ అహమ్మద్ గౌస్ పై కారణం లేకుండా సెక్షన్ 3 కేసులు నమోదు చేయడం బూటకమన్నారు. తక్షణమే కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విలేకరులపై అక్రమ కేసులు బనాయించడం బాధాకరమని, నిజాయితీగా వార్తలు రాస్తున్నప్పటికీ అక్రమ కేసులు పెడుతూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ము ఖ్యంగా ప్రభుత్వ వ్యతిరేక వార్తలు, ప్రజా సమస్యలను రాస్తున్నారనే అక్కసు తోనే సాక్షి పత్రిక పై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని తెలిపారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డికి ఎటువంటి ముందస్తు నోటీసుల ఇవ్వకుండా నిర్బంధ సోధాలు చేసి భయభ్రాంతులకు గురి చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాత్రికేయులు మీడియా ప్రతినిధులపై మోపిన అక్రమ కేసులను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టు మిత్రులు షాన్ బాషా, ఖుద్దషా, సుగుణయ్య, ప్రభాకరరావు, సాంబశివరావు, రెడ్డి, శ్రీనివాసరావు, సైదా, మీరా, తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛను కాపాడాలంటూ దివిసీమ జర్నలిస్టులు నిరసన ర్యాలీ





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పత్రికా స్వేచ్ఛను కాపాడాలంటూ,ప్రముఖ దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో పోలీసులు నిర్బంధ సోదాలు చేయడాన్ని నిరసిస్తూ దివిసీమ కు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అవనిగడ్డ ప్రెస్ క్లబ్ నుంచి రాజీవ్ గాంధీ సెంటర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకూ జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ చేశారు. అనంతరం తాహసీల్దార్ నాగ మల్లేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐజేయు సభ్యులు పెరవలి రవి మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక వార్తలు రాస్తున్నందుకు సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం తగదన్నారు. ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా నిర్బంధ సోదాలు చేసి, భయ భ్రాంతులకు గురి చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమే అన్నారు. ఇలాంటి చర్యలు ప్రజా స్వామ్యానికి మంచిది కాదన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తల వస్తే వాటిని ఖండించడం, లేదా కోర్టు ద్వారా పరువు నష్టం దావాలు వేయటం చేయాలే గానీ ఎడిటర్ కుటుంబాన్ని భయ భ్రాంతులకు గురి చేసేలా ప్రవర్తించడం మంచిది కాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్యవర్గ సభ్యులు పుట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలాంటి ముందస్తు సమాచారం, నోటీసులు లేకుండా సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లోకి పోలీసులు నిర్బంధంగా ప్రవేశించి భయభ్రాంతులకు గురి చేయడం పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించడమే అన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ దోవా గోవర్ధన్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం ఉన్నా ప్రభుత్వ వ్యతిరేక వార్తలు ఇస్తున్నందుకు ఇలా నిర్బంద సోదాలతో భయ భ్రాంతులకు గురిచేయడం పత్రికా స్వేచ్ఛకు గొడ్డలి పెట్టు అన్నారు. ఇలాంటి చర్యలు ద్వారా భయపెట్టాలని చూడడం ప్రజా స్వామ్యానికి మంచిది కాదన్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ, మోపిదేవి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అప్పికట్ల శ్రీనివాసరావు, కొండపల్లి శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టులు కోట సుబ్బారావు, కోట యూరి గగారిన్, అలపర్తి గోపాలకృష్ణ, ఉప్పాల సుబ్బారావు, సామర్లపల్లి లక్ష్మణ బాబు, కొండవీటి సురేష్, జరుగు శ్రీనివాసరావు, చిట్టిప్రోలు కేశవకుమార్, ఆకురాతి ప్రసాద్, ఆకుల సుధీర్ కుమార్, ఇమ్మడిశెట్టి రామారావు, చందు శ్రీనివాసరావు, విష్ణుభట్ల శ్రీనివాసరావు, రిమ్మనపూడి విజయ్ తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తి తీర్చడానికే చలివేంద్రాలు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** బాటసారుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని శ్రీకాకుళంలో కొండవీటి కృష్ణమూర్తి సతీమణి రత్నకుమారి జ్ఞాపకార్థం, కొండవీటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని యువ నాయకులు ప్రారంభించారు . ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ జనసేన పార్టీ నాయకుల సేవానిరతి స్ఫూర్తిదాయకం అన్నారు. టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, ఘంటసాల ఏఎంసీ చైర్ పర్సన్ తోట కనక దుర్గ, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), టీడీపీ గ్రామ అధ్యక్షులు దాశం రామకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ కొమరగిరి నాగిని, మాజీ ఎంపీటీసీ ఆత్మూరి సీతారామయ్య, కూటమి నాయకులు బాబూరావు, కొండవీటి లీలాకృష్ణ, కొండవీటి నాగేశ్వరరావు, కొండవీటి వెంకట్రావు, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు,శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## నెల రోజులుగా రోడ్డుపై ఇబ్బందులు

### అధికారులు వెంటనే తారు రోడ్డు నిర్మించండి

**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిలకలపూడి, ఘంటసాల ఆర్ అండ్ బి తారు రోడ్డు నిర్మించి వాహనదారుల, బాటసారుల ఇబ్బందులు తీర్చాలని అధికారుల ను ప్రజలు వేడుకుంటున్నారు. గత నెల రోజుల పైగా సుమారు రెండు కిలోమీటర్ల మేర ఉన్న రోడ్డును 80 లక్షల అంచనాలతో రోడ్డు నిర్మాణం చేయటానికి ప్రొక్లైన్లతో తవ్వి అలాగే ఉండటంతో రాళ్లు పైకి లేచి ఉండటంతో వాహనాలు వెళ్ళటానికి ఎంతో ఇబ్బందిగా ఉందని అనేక ఇబ్బందులు పడుతున్నామనీ వేడుకుంటున్నారు. వెంటనే అధికారులు స్పందించి తారు రోడ్డు నిర్మించి వాహనదారులు బాటసారుల ఇబ్బందులు తీర్చాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, అవనిగడ్డ మండల తహాశీల్దార్ కె. నాగమల్లేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూ నాంట్ జన్మదినమైన మే 8 వ తేదీని " ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం" గా జరుపుకుంటున్న అన్నారు. ప్రస్తుతం ఈ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు 200 దేశాలలో విస్తరించి, బాధిత ప్రజల కు తమ సేవలు అందిస్తున్నాయని ఆయన తెలిపారు. కృష్ణా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ వంగర శేషగిరిరావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు ప్రజలకు అందించిన సేవలను వివరించారు.అవనిగడ్డ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ అన్నపరెడ్డి వీర కుమారి మాట్లాడుతూ, యుద్ధ రంగంలో గాయాల పాలైన సైనికులకు,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు చేస్తున్న సేవలు వివరించారు.ఈ సందర్భంగా, 2005 వ సంవత్సరంలో రెడ్ క్రాస్ సొసైటీ జీవిత కాల సభ్యులుగా చేరి నిరంతరంగా తమ సేవలు అందిస్తున్న ఆది రామమోహనరావు ఘనంగా సత్కరించారు. వారు సమాజానికి చేసిన సేవల ను పలువురు వక్తలు ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జీవిత కాల సభ్యులు తుంగల వెంకట గిరి, భోగాది సుబ్రహ్మణ్యేశ్వర రావు, రెవెన్యూ సిబ్బంది, యూత్ రెడ్ క్రాస్ విద్యార్థినీ విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## పదవి ముఖ్యం కాదు సేవే శాశ్వతం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పదవు అనేది వస్తూ పోతూ ఉంటుందని, సమాజానికి చేసిన సేవే శాశ్వతంగా ఉంటుందని చైల్డ్ హుడ్ గ్రూప్ కార్యదర్శి దీవి లీలాకృష్ణ అన్నారు. గురువారం స్థానిక చైల్డ్ హుడ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషికి జీవితంలో పదవులు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి అయితే పదవులు శాశ్వతం కాదని మనిషి చేసిన సేవలే శాశ్వతం కాదు అని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. మనం ఉన్నా లేకున్నా మనం చేసిన సేవలే సమాజంలో చెరగని ముద్ర వేస్తాయని అన్నారు. రానున్న రోజుల్లో కూడా డాక్టర్ విజయకుమార్ సేవలు లాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్హుడ్ సభ్యులు అన్నపరెడ్డి కృష్ణ, అనపర్తి గోపాలకృష్ణ బండే శ్రీనివాసరావు, నీలకంఠం రామ్మోహన్, మోపిదేవి శ్రీనివాసరావు, అద్దేపల్లి నాగేశ్వరరావు,పర్చూరి మురళీకృష్ణ, చింతలపూడి శేఖర్, రేపల్లె వెంకటేశ్వరరావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

### దేవస్థాన ధర్మకర్తల కోసం

## అర్జీలు సమర్పించండి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లంకమ్మ అమ్మవారి దేవస్థానం, శ్రీ రాజరాజేశ్వరి సహిత రాజశేఖర్ స్వామి వారి దేవస్థానము లకు ధర్మకర్తల ను ఏర్పాటు లో భాగంగా ఆసక్తి గలవారు తమ తమ బయోడేటా తో అర్జీలను ఈనెల 30వ తేదీ లోపు కృష్ణా జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వారి కార్యాలయానికి పంపాలని గురువారం ఆయా ఆలయాల కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయ ఆవరణ లోని ఆస్థాన మండపంలో వైశాఖ శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు వైభవంగా జరిగాయి ఈ వ్రతాలలో 15 మంది దంపతులు పైగా వ్రతాలు నిర్వహించారు. అర్చక స్వామి దివి నరసింహమూర్తి వ్రతాలు నిర్వహించి వ్రతం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు దంపతులు వ్రతాల్లో పాల్గొన్న వారికి ఉచితంగా పూజా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి లక్ష్మీనారాయణ స్వామివారి ని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## అయినంపూడి డ్రైన్లో కిక్కిస తొలగింపు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఐనంపూడి డ్రైన్లో ఎగువ నీరు వచ్చినప్పుడు అడ్డుగా ఉన్న కిక్కిస తొలగింపు పనులతోపాటు పలు అభివృద్ధి పనులను డ్రైనేజీ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ బాబు గురు వారం పరిశీలించారు. మల్లాయి చిట్టూరు శివారులోని కాజ వంతెన దగ్గర ఐనంపూడి డ్రైన్ పనులను పరిశీలించి జేఈ భగవతితో మాట్లాడారు. డ్రైనేజీ శాఖ ఆధ్వర్యంలో పనులు చేపట్టడం పట్ల మల్లాయిచిట్టూరు నీటి సంఘం అధ్యక్షులు ఆవుల ధర్మవెంకట నరసయ్య ఈఈకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# విజయ సింధూరం - జయహో మోడీ ర్యాలీ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఉగ్రవాదంపై భారత్ పోరు అద్వితీయం అని టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. గురువారం సాయంత్రం అవనిగడ్డలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో విజయ సింధూరం - జయహో మోడీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ, జనసేన నాయకులు పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి జయహో భారత్ అంటూ నినదించారు. జాతీయ పతాకాలు చేతబూని భారత సైన్యానికి మద్దతుగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార విభాగం నాయకులు లంకే యుగంధర్, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కర్రా సుధాకర్, జనసేన సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, గుడివాక శివరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, నాయకులు యాసం లంకమ్మ, చెన్ను శివాజీ, చెన్ను బాబూరావు, లింగం బాబూరావు, మండలి వెంకటేశ్వరరావు, దేగల రాఘవ, విశ్వనాధుని మురళీమోహన్, మొగల్ మురాద్ బేగ్, యలవర్తి చిన్నా, కొండవీటి పాండురంగారావు, భోగిరెడ్డి బుజ్జిబాబు, గుగ్గిలం శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీని సత్కరించిన రెవిన్యూ సిబ్బంది

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రెడ్ క్రాస్ ద్వారా విశిష్ట సేవలు అందించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి గురువారం రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ చేతు ల మీదుగా బంగారు పతకం, పురస్కారం అందుకున్న సందర్భంగా కలెక్టరే ట్‌లోని వారి చాంబర్‌లో అసిస్టెంట్ కలెక్టర్ ఫర్హీన్ జైద్, డిఆర్ఓ కే చంద్ర శేఖర రావు,కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఆర్డిఓ కే స్వాతి, డిఎం &హెచ్ఓ డా. శర్మిష్ట, కలెక్టరేట్‌సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు.

## వెంకటేశ్వర రాజ్‌కు నేషనల్ లాక్రాస్‌లో కాంస్య పథకం



**నందిగామ, మే 8, మేజర్ న్యూస్:** ఆగ్రా నగరంలో జరిగిన నేషనల్ లాక్రాస్ ఛాంపి యన్షిప్ 2025-26లో సీనియర్ విభాగం లో కాంస్య పథకం సాధించిన నందిగామ పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఒర్సు ఏడుకొండలరావు కుమారుడు వెంకటేశ్వరరాజ్‌ను నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగ న్మోహనరావు అభినందించారు. నందిగామ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఏడుకొండలరావు కుమారున్ని ఆయన అభినందించారు.

## జనసేన గ్రామ అధ్యక్షునికి వెంకట్రామ్ పరామర్శ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దక్షిణ చిరువోలులంక గ్రా మ జనసేన పార్టీ అధ్యక్షుడు బచ్చు మురళీకృష్ణను యువనాయకులు మండ లి వెంకట్రామ్ పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన మురళీకృష్ణ ఇంటి వద్ద కోలుకుంటుండగా గురువారం ఆయనను మండలి వెంకట్రామ్, తూర్పు కృష్ణా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు పరా మర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాం క్షించారు. ఆయన వెంట ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, నీటి సంఘం అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, చందన నరసింహారావు తదితరులు ఉన్నారు.

## రేపటి నుండి లక్ష్మీనారాయణ స్వామివారి బ్రహ్మోత్సవాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన అవనిగడ్డలో కొలువై ఉన్న శ్రీ భూనీల రాజ్య లక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు వైఖానాస ఆగమ శాస్త్ర ప్రకారం స్వామి వారి కళ్యాణ అత్యంత వైభవంగా జరుపనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త పోతరాజు భాస్కర రావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ దంపతులు పాల్గొంటారని, పోతరాజు పవన్ కుమార్- సుమిత్ర దంపతులు కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారని, పదవ తేదీన స్వామివారిని పెండ్లి కుమారుని చేయుట, విష్ణు సహస్రనామ పారాయణం, విశ్వక్సేన ఆరాధన, అగ్ని ప్రతిష్టాపన ధ్వజారోహణ కార్యక్రమాలతో ఉత్సవాలు ప్రారంభమ వుతాయి అన్నారు. 11వ తేదీన నృసింహ జయంతి, శేష వాహనంపై స్వామివారిని గ్రామోత్సవ కార్యక్రమాన్ని బుద్ధ ప్రసాద్ ప్రారంభిస్తారని రాత్రికి జగ జ్యోతి ఎదుర్కోల కళ్యాణ మహోత్సవం జరుగుతుందని 12వ తేదీ నిత్య హోమం బలిహరణం విశేష హోమాలు జరుగుతాయి అన్నారు. 13వ తేదీన స్వామివారి చక్రస్నానం మహా ఆశీర్వచనాలు జరుగుతాయ న్నారు. 14వ తేదీ సాయంత్రం ద్వాదశ ప్రదక్షిణలు సైనోత్సవంతో కార్యక్రమాలు ముగుస్తాయని అన్నారు.

# వీఎంసీ పరిధిలో మరుగుదొడ్లు అన్ని అందుబాటులో ఉండాలి

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలో గల మరుగుదొడ్లు అన్ని అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా భవానిపురం, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్, హెచ్ బి కాలనీ, సివిఆర్ ఫ్లైఓవర్ ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని మరుగుదొడ్లను అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇంజనీరింగ్ సిబ్బంది, ప్రజారోగ్యం సిబ్బంది సమన్వయంతో మరుగుదొడ్లు ఎక్కడైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, మరుగుదొడ్ల నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించిన కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్‌లో గల స్మార్ట్ స్ట్రీట్‌ను పరిశీలించారు. 200 మీటర్ల విస్తీర్ణంలో 40 వీధి విక్రయదారులకు నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్‌లో భాగంగా అభివృద్ధి చేయబడుతున్న స్మార్ట్ స్ట్రీట్‌ను పరిశీలించి స్మార్ట్ స్ట్రీట్‌ను ఆహ్లాదకరమైన వాతావరణంలో అందుబాటులో తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి హెచ్ బి కాలనీలో గల అన్నా క్యాంటీన్‌ను పరిశీలించారు. అక్కడ ఉన్న ప్రజలకు అన్న క్యాంటీన్ సమయానికి తెరుస్తున్నారా లేదా ఆహార నాణ్యత ఎలా ఉంది వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లలో చేపట్టాల్సిన మరమ్మతులను గమనించి, ఆ అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్‌ను ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదు అని మందలించారు. అన్న క్యాంటీన్లలో ఎటువంటి మరమతులు ఉన్న తక్షణమే అధికారులు స్పందించి వెనువెంటనే చేయించాలని అధికారులందరినీ ఆదేశించారు. తదుపరి సివిఆర్ ఫ్లై ఓవర్ వద్ద జరుగుతున్న డీసిల్టింగ్ పనులను పరిశీలించారు. రానున్న వర్షాకాలం దృశ్య వర్షపు నీరు రోడ్లపైన నిలువ ఉండకుండా ఉండేందుకు డీసిల్టింగ్ ప్రక్రియను వేగవంతం చేసి వర్షాకాలంలోపు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో గల అన్ని డ్రైన్లలో డీసిల్టింగ్ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సూపరింటెండింగ్ ఇంజనీర్ పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేఖ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, జాయింట్ డైరెక్టర్ లత, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ చేతుల మీదుగా కృష్ణా కలెక్టర్ బాలాజీకి పురస్కారం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం, అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం సందర్భంగా గురువారం విజయవాడలోని రాజభవన్ దర్బార్ హాలులో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఐఆర్సిఎస్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎస్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్లకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 20 రక్త దాన కేంద్రాలు నడుస్తున్నాయని అందులో ప్రతి సంవత్సరం 65 వేల రక్త యూనిట్లు పైగా సేకరించడం జరుగుతుందన్నారు. ఇందులో నుంచి అవసరం ఉన్న ప్రజలకు లక్షకు పైగా యూనిట్ల రక్తం ఇవ్వడం జరుగుతుందని, అందులో మూడవ వంతు యూనిట్లు ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందే పేద రోగులకు ఉచితంగా సరఫరా చేస్తున్నామన్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ రెడ్ క్రాస్ ద్వారా విశిష్ట సేవలు అందించిన కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి బంగారు పతకము, పురస్కారం అందజేసి అభినందించారు. గత ఏడాది బుడమేరు, కృష్ణానది వరదలలో జిల్లా ప్రజానీకాన్ని ఆదుకునే ప్రయత్నంలో బాలాజీ చేసిన కృషికి గుర్తింపుగా రెడ్ క్రాస్ ఈ అవార్డును ప్రకటించింది. కనీస రవాణా సదుపాయాలు సైతం అందుబాటులోకి రాని విపత్కర పరిస్థితుల్లో లోతట్టు ప్రాంతాలను సందర్శించి బాధితులకు బాసటగా నిలిచారు కలెక్టర్ బాలాజీ. బుడమేరు వరద, ఎదురుమొండి దీవుల వరద ముంపు బాధితులకు అండగా వరదలు పూర్తయ్యే వరకు జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ప్రజలను విపత్తు నుండి కాపాడి వారికి పెద్దయెత్తున ఆహార పదార్థాలను సరఫరా చేయించారు. అలాగే జిల్లాలో రెడ్ క్రాస్ సేవలు విస్తృతంగా అందించుటకు నిరంతరం రెడ్ క్రాస్ జిల్లా కమిటి కి దిశానిర్దేశాలు చేస్తూ ముందుకు నడపడం విశేషం. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అందుకున్న ఈ అవార్డు, జిల్లాకే గర్వకారణం. రాష్ట్రవ్యాప్తంగా మానవతా సేవా కార్యక్రమాల బలోపేతానికి కృషిచేస్తున్న వారికి ఈ అవార్డు విశిష్ట గుర్తింపుగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రథమ మహిళ సమీరా నజీర్, గవర్నర్ కార్యదర్శి డాక్టర్ ఎం హరి జవహర్లాల్, ఐ ఆర్ సి ఎస్ చైర్మన్ వై డి రామారావు, రెడ్ క్రాస్ ఆంధ్ర ప్రదేశ్ శాఖ సీఈవో, ప్రధాన కార్యదర్శి ఏకే ఫరీదా, రాజభవన్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రంలోనే ఉత్తమ జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిగా ఎస్ కే షాహిద్ బాబు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బుధవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గిరిజన గురుకులాల వసతి గృహాల విద్యార్థులకు 2025సంవత్సరం 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలులో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు, ప్రశంసా పత్రాలు,నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కృష్ణాజిల్లా10 తరగతిలో 95% ఇంటర్మీడియట్ ఫలితాల్లో 93% అత్యధిక ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో కృష్ణాజిల్లా మొదటి స్థానంలో ఉండటానికి అత్యుత్తమ పనితీరు ప్రదర్శించి కృషిచేసిన,కృష్ణా జిల్లా సాంఘిక సంక్షేమ ఉపసంచాలకులు ఎస్ కే షాహిద్ బాబుని రాష్ట్రంలోనే ఉత్తమ జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిగా ఎంపిక చేసి సాంఘిక సంక్షేమ మంత్రివర్యులు డి. బాల వీరాంజనేయ స్వామి, ప్రధాన కార్యదర్శి యం యం నాయక్, సాంఘిక సంక్షేమ డైరెక్టర్ బి.లావణ్య వేణి దుశ్యాలువాతో సత్కరించి రాష్ట్రస్థాయి మెరిటోరియర్స్ అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

# టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో టౌన్ వెల్డింగ్ కమిటీతో మొదటి సమావేశం నిర్వహించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పడిన టౌన్ వెండింగ్ కమిటీలో 19 మంది సభ్యులతో చైర్మన్గా ఉన్న కమిషనర్ ఈ సమావేశంలో వీధి వ్యాపారస్తులకు ఉండే సమస్యలు, ఈ కమిటీ ద్వారా తెలియపరచాలని అన్నారు. ఈ సమావేశంలో విధి వ్యాపారస్తులకు ఐడి కార్డులు జారీ చేయాలని, వ్యాపారం చేసే ప్రతి వీధి వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్ ఉండాలని చర్చించారు. వీధి వ్యాపారస్తులు మూడు జోన్లలో వ్యాపారం చేసుకోవచ్చని రెడ్ జోన్, గ్రీన్ జోన్, అంబర్ జోన్ వంటి మూడు జోన్లలో వ్యాపారం చేసుకోవచ్చని అయితే రెడ్ జోన్, గ్రీన్ జోన్, అంబర్ జోన్ లో ఏ ఏ ప్రాంతాలు రావాలో వాటిని ఫీల్డ్ ఇన్స్పెక్షన్ ద్వారా అధికారులు పరిశీలించి కమిటీ ముందుకు నివేదిక సమర్పించాలని తెలిపారు. 2018 లో చేసిన సర్వే ప్రకారం 17 వేల వీధి విక్రయదారులు ఉన్నారని, మళ్లీ సర్వే చేసి ప్రస్తుతం ఉన్న వీధివిక్రయదారులను తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్ట్రీట్ వండర్స్ యాక్ట్ ప్రకారం వారికి విజయవాడ నగరపాలక సంస్థ తరఫున ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా కమిటీ ద్వారా జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ శర్వాణి మూర్తి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ ప్రియాంక, వీధి విక్రయ దారులు మారుతీ రావు, శ్రీనివాస్, షబ్బీర్, బాలకృష్ణ, జగన్మోహన్, రత్నకుమారి, నాగమల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999